# ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
## వ్యవసాయ వాతావరణ శాస్త్ర విభాగము
## వ్యవసాయ పరిశోధనా కేంద్రం, రాజేంద్రనగర్
## 'రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు'
## తేది 13.11.2007 [సోమవారం ఉదయం] వరకు

**బులెటిన్ నెం. XIV/89/2007** **తేది.** 13.11.2007

గత నాలుగు రోజులుగా, దక్షిణ కోస్తా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసాయి మరియు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ప్రధానంగా వాతావరణం పొడిగావుంది. భారత వాతావరణ సంస్థ, పూణె, అందించిన సమాచారం ప్రకారం, రాబోవు నాలుగు రోజుల్లో దక్షిణ కోస్తా మరియు రాయల సీమ జిల్లాల్లో అక్కడక్కడ తేలిక పాటి జల్లులు కురిసే సూచనలున్నాయి. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉంటుంది.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- ప్రత్తిలో నల్లమచ్చ తెగులు (బ్లాక్ఆర్మ్) గమనించడమైనది. నివారణకు, 30 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ + 1 గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ మందులను **10 లీటర్ల** నీటిలో కలిపి 15 రోజుల వ్యవధితో 2-3 సార్లు పిచికారిచేయాలి.
- పత్తి పైరులో పేనుబంక, పచ్చదోమ మరియుతామర పురుగులు గమనించడమైనది. నివారణకు, **1.6** మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా **1.5** గ్రా. అసిఫేట్ లేదా **0.4** మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- వరంగల్ జిల్లాలో దీర్ఘకాలిక ప్రత్తి పంగడాల్లో బూడిద (గ్రే మిల్డ్యూ) తెగులు గమనించడమైనది. నివారణకు, **3** గ్రా. నీటిలో కరుగు గంధకము మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత రాత్రి ఉష్ణోగ్రతలు వరిపై అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు ఆశించినచో నివారణకు, 0.6 గ్రా. ట్రైసైక్లోజోల్ మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలో వరిలో పొడ/మాగుడు తెగులు మరియు కాండంకుళ్ళు తెగుళ్ళు గమనించడమైనది. వీటి నివారణకు,

  **మాగుడు తెగులు**
  - 2 మి.లీ. హెక్సాకోనోజోల్ లేదా వాలిడామైసిన్ లేదా 1 మి.లీ. ప్రొపికోనాజోల్ మందును లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధితో రెండు సార్లు పిచికారి చేయాలి.

  **కాండం కుళ్ళు తెగులు**
  - 2 మి.లీ. వాలిడామైసిన్ లేదా హెక్సాకోనోజోల్ మందును లీటరు నీటిలో కలిపి మొదలు తడిచేటట్లు పిచికారి చేయాలి.
- వరంగల్, నల్గొండ, తూర్పు మరియు పశ్చిమ గోదావరి మరియు శ్రీకాకుళం జిల్లాలో వరిలో సుడిదోమ గమనించడమైనది. నివారణకు, 1.5 మి.లీ. ఇథోఫెన్‌ప్రాక్స్ లేదా 1.5 గ్రా. అసిఫేట్ లేదా 0.2గ్రా. థయామిథోక్సామ్ మందును లీటరు నీటిలో కలిపి పంట మొదళ్ళ లో పడేటట్లు పిచికారి చేయాలి. ఒక వేళ, ఆకునల్లి లేదా కంకినల్లి గమనించినట్లయితే, అసిఫేట్ మందును పిచికారి చేయవద్దు.
- కంది పంటపై శనగ పచ్చ పురుగు గమనించడమైనది. నివారణకు,
  - శనగపచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.
  - శనగపచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.
  - పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.
- మిరపలో త్రిప్సు (పై ముడత), కొమ్మ ఎండు మరియు కాయకుళ్ళు, సెర్కోస్పోరా ఆకుమచ్చ, కానోఫోరా కొమ్మఎండు మరియు బూడిద తెగుళ్ళు గమనించడమైనది. వీటి నివారణకు,

  **తామర పురుగులు**
  - 2.0 మి.లీ. ఫిప్రొనిల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

  **కొమ్మ ఎండు మరియు కాయకుళ్ళు తెగులు**
  - 1.5 గ్రా. కాప్టాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

  **సెర్కోస్పొరా ఆకుమచ్చ తెగులు**
  - 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 1 గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

  **కానోఫోరా కొమ్మఎండు తెగులు**
  - 0.2 గ్రా. ప్లాంటామైసిన్ లేదా పోషామైసిన్ లేదా 0.1 గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ + 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేయాలి.

  **బూడిద తెగులు**
  - 3 గ్రా. నీటిలో కరిగే గంధకమును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

- మిరపలో జింక్ మరియు బోరాన్ లోపం గమనించడమైనది. ప్రస్తుత రాత్రి ఉష్ణోగ్రతలు ఈ పోషకాల లోపం పెరగడానికి ఆనుకూలం. పోషక లోపాల సవరణకు,

  **జింక్**

  - 2 గ్రా. జింక్ సల్ఫేట్‌ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

  **బోరాన్**

  - 1.5 గ్రా. బోరాన్‌ను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

- నిజామాబాద్ జిల్లాలో చెరుకులో తెల్ల పేను (ఊలి ఎఫిడ్),దూదేకుల పురుగు మరియు పొలుసు పురుగు గమనించడమైనది. వీటి నివారణకు,

  **తెల్ల పేను**

  - 3 మి.లీ. మాలాథియాన్ లేదా 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1 గ్రా. అసిఫేట్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. ఉధృతి ఎక్కువ ఉన్నట్లయితే 1 గ్రా. అసిఫేట్ + 1 మి.లీ. డై క్లోర్‌వాస్ మందుల ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

  **దూదేకుల పురుగు**

  - 2 మి.లీ. ఎండోసల్ఫాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

  **పొలుసు పురుగు**

  - 2 మి.లీ. మాలాథియాన్ లేదా డైమిథోయేట్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మామిడిలో పక్షికన్ను తెగులు (ఆంత్రాక్నోస్) ఆశించడానికి అనుకూలం. నివారణకు,1గ్రా. కార్బండజిమ్ లేదా 3గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ద్రాక్షపై పక్షి కన్ను మరియు బూడిద తెగులు గమనించడమైనది. వీటి నివారణకు 1 మి.లీ. హెక్సాకోనాజోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- అరటిలో సిగటోకా ఆకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు, 1 మి.లీ. ట్రైడిమార్ఫ్ లేదా ప్రొపికోనాజోల్ మందును లీటరు నీటిలో కలిపి 20 రోజుల వ్యవధితో 2-3 సార్లు పిచికారి చేయాలి.

**పశు పోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు
  - ఆవులు మరియు గేదెలలో గొంతువాపు వ్యాధి, గొంతు మరియు గాలికుంటు వ్యాధి,
  - మేకలు మరియు గొర్రెలలో ఈ.టి. మరియు పి. పి. ఆర్. వ్యాధి.
  - గొర్రెలలో అమ్మవారు సోకుటకు అనుకూలు. వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
- గొర్రెలలో ముందు జాగ్రత్త చర్యగా నీలి నాలుక వ్యాధి సోకకుండా, రైతులు గొర్రెలను రాత్రివేళలో పాకలో ఉంచవలెను.

**సమాప్తం**

**ప్రధాన వ్యవసాయ వాతావరణ శాస్త్రజ్ఞులు**

# ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
## వ్యవసాయ వాతావరణ శాస్త్ర విభాగము
## వ్యవసాయ పరిశోధనా కేంద్రం, రాజేంద్రనగర్

బులెటిన్ నెం. XIV/ 89/ 2007 తేది. 13.11.2007

**'<u>దక్షిణ తెలంగాణా మండల రైతులకు</u>**

**<u>వాతావరణం – వ్యవసాయ సలహాలు</u>'**

**తేది 13.11.2007 [మంగళవారం] ఉ.8.30 నుండి 17.11.2007 [శనివారం] ఉ.8.30 వరకు వాతావరణ సలహాలు**

రాబోవు నాలుగు రోజులలో, ఆకాశం పాక్షికంగా మేఘావృతమై, శుక్ర వారం రోజు తేలిక పాటి జల్లులు కురిసే సూచనలున్నయి. ఉత్తర దిశ నుండి గాలి సరాసరి గంటకు 5 నుండి 8 కి.మీ. చొప్పున వీయవచ్చును. రాబోవు నాలుగు రోజులలో పగటి మరియు రాత్రి ఉష్ణోగ్రతలు వరుసగా 28 నుండి 30 మరియు 12 నుండి 13 డిగ్రీల సెల్సియస్ మధ్య వుంటాయి.

**<u>వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు</u>**

**<u>ప్రత్తి</u>**

- ప్రత్తి పైరులో పేనుబంక, పచ్చదోమ మరియు తామర పురుగులు గమనించడమైనది. నివారణకు, 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 1.5 గ్రా. అసిఫేట్ లేదా 0.4 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**<u>వరి</u>**

- ప్రస్తుత రాత్రి ఉష్ణోగ్రతలు వరిపై అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు ఆశించినచో నివారణకు, 0.6 గ్రా. ట్రైసైక్లోజోల్ మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**<u>కంది</u>**

- కంది పంటపై శనగ పచ్చ పురుగు గమనించడమైనది. నివారణకు,
  - శనగపచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.
  - శనగపచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.
  - పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.

**<u>ద్రాక్ష</u>**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ద్రాక్షపై పక్షి కన్ను మరియు బూడిద తెగులు గమనించడమైనది. వీటి నివారణకు 1 మి.లీ. హెక్సాకోనాజోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**<u>ఆముదం</u>**

- ఆముదంపై బూజు తెగులు, కొమ్మ మరియు కాయతొలుచు పురుగులను గమనించడమైనది. నివారణకు,

**బూజు తెగులు**

- తెగులు సోకిన గెలలను త్రుంచి కాల్చివేయాలి.
- 1 గ్రా. కార్బండాజిమ్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**కాయ మరియు కొమ్మతొలుచు పురుగు**

- 2 మి.లీ. డైమిథోయేట్ లేదా మోనోక్రోటోఫాస్ మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**<u>మిరప</u>**

- మిరపలో జింక్ మరియు బోరాన్ లోపం గమనించడమైనది. ప్రస్తుత రాత్రి ఉష్ణోగ్రతలు ఈ పోషకాల లోపం పెరగడానికి అనుకూలం. పోషక లోపాల సవరణకు,

**జింక్**

- 2 గ్రా. జింక్ సల్ఫేట్‌ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**బోరాన్**

- 1.5 గ్రా. బోరాన్‌ను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**<u>కూరగాయలు</u>**

- వంగలో మొవ్వు మరియు కాయ తొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు,
  - పురుగు సోకిన కొమ్మలను మరియు కాయలను త్రెంపి నాశనము చేయాలి.
  - 3 గ్రా. కార్బరిల్ లేదా 2 మి.లీ. ఎండోసల్ఫాన్ మందును లీటరు నీటిలో కలిపి 10 రోజుల వ్యవధితో మార్చి మార్చి పిచికారి చేయాలి.
- కూరగాయలలో ఎండు తెగులు గమనించడమైనది. నివారణకు, మొక్కల మొదళ్ళ వద్ద 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి ద్రావణాన్ని పోయాలి.
- కూరగాయలలో రసంపీల్చే పురుగులు గమనించడమైనది. నివారణకు, 2 మి.లీ. ఫిప్రోనిల్ లేదా డైమిథోయేట్ లేదా మెటాసిస్టాక్స్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు తీగ జాతి కూరగాయల పంటలపై ఆకు మచ్చ,పక్షికన్ను మరియు బూడిద తెగుళ్ళు ఆశించుటకు అనుకూలం. నివారణకు,

**ఆకుమచ్చ మరియు పక్షికన్ను తెగుళ్ళు**

- **2.5**గ్రా. మాంకోజెబ్ లేదా **3** గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**బూడిద తెగులు**

- **1** మి.లీ. డైనోకాప్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ

**గమనిక:** తీగజాతి కూరగాయలపై గంధకం మందును వాడరాదు.

- టమాటాలో ఆకుమాడు తెగులు గమనించడమైంది. నివారణకు, **1** గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- క్యారెట్ మరియు వెల్లుల్లి పంటలను సాగు చేయాలి.

**పశు పోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు
  - ఆవులు మరియు గేదెలలో గొంతువాపు వ్యాధి, గొంతు మరియు గాలికుంటు వ్యాధి,
  - మేకలు మరియు గొర్రెలలో ఈ.టి. మరియు పి.పి.ఆర్. వ్యాధి,
  - గొర్రెలలో అమ్మవారు సోకుటకు అనుకూలం. వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
- గొర్రెలలో ముందు జాగ్రత్త చర్యగా నీలి నాలుక వ్యాధి సోకకుండా, రైతులు గొర్రెలను రాత్రి వేళలో పాకలో ఉంచవలెను.

**సమాప్తం**

**ప్రధాన వ్యవసాయ వాతావరణ శాస్త్రజ్ఞులు**

---

ప్రకటన :- **డా. దండ రాజి రెడ్డి**, ప్రధాన వ్యవసాయ వాతావరణ శాస్త్రజ్ఞులు, వ్యవసాయ వాతావరణ శాస్త్ర విభాగము, వ్యవసాయ పరిశోధనా కేంద్రం, రాజేంద్రనగర్,

ఫోన్.నెం. 9540-24016901, **e-mail : agromet2002@yahoo.co.in**